www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...  తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-162 | పేజీలు - 4  వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## మెడికల్ టర్మినేషన్ కేసులో సుప్రీం సంచలన తీర్పు

### అబార్షన్ మహిళల హక్కు

### వివాహితలు, అవివాహితలకు కూడా ఒకే చట్టం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** అబార్షన్ మహిళల హక్కు అని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత, అవివాహితులకు అబార్షన్ హక్కు... సుప్రీంకోర్టు సంచలన ఉత్తర్వులు వెలువరించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు గురువారం సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. వైవాహిక స్థితితో సంబంధం లేకుండా స్త్రీలు.. చట్టప్రకారం సురక్షిత అబార్షన్ చేయించుకోవచ్చని తేల్చి చెప్పింది దేశ సర్వోన్నత న్యాయస్థానం. అబార్షన్ చట్టం ప్రకారం వివాహిత, అవివాహిత మహిళ అని విభజించడం రాజ్యాంగపరంగా సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక స్థితితో సంబంధం లేకుండా స్త్రీలందరికీ సురక్షితమైన, చట్టబద్ధమైన అబార్షన్ చేయించుకునే హక్కు ఉందని తెలిపింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ(ఎంటీపీ) చట్టం ప్రకారం 24 వారాల లోపు గర్భాన్ని తొలగించుకునేందుకు అవివాహిత మహిళలకు అవకాశం ఉంటుందా అన్న అంశంపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఈ మేరకు తీర్పు చెప్పింది. అబార్షన్ చట్టం ప్రకారం వివాహిత, అవివాహిత మహిళ అని విభజించడం రాజ్యాంగపరంగా సరికాదని జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఏఎస్ బోపన్నతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఇలాంటి విభజన వల్ల.. వివాహం అయిన మహిళలే లైంగిక కార్యకలాపాలలో భాగం అవుతారన్న మూస భావనకు దారితీస్తుందని కోర్టు పేర్కొంది. గర్భంపై హక్కులు వివాహిత, అవివాహిత మహిళలకు సమానంగా ఉంటాయని ఉద్ఘాటించింది. ఈ సందర్భంగా చట్టంలో అత్యాచారంపై ఉన్న నిర్వచనంలో.. వైవాహిక అత్యాచారాన్నీ భాగం చేయాలని జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. ప్రస్తుతం పెళ్లి కాని మహిళలు, సింగిల్‌గా ఉన్న మహిళలకు అబార్షన్ చేయించుకునే గడువు 20 వారాలుగా ఉంది. వివాహిత మహిళలకు మాత్రం ఇది 24 వారాలుగా ఉంది. అవివాహిత మహిళల విషయంలో ఈ తేడా.. వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తోందని కేసు విచారణ సందర్భంగా ఆగస్టు 7న సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇద్దరి విషయంలో రిస్క్ ఒక్కటే అయినా.. సమయంలో ఎందుకు తేడా ఉంటోందని ప్రశ్నించింది. ఏకపక్షంగా ఉన్న ఈ క్లాజును రద్దు చేస్తామని అప్పుడే పేర్కొంది. ఈ కేసుపై ఆగస్టు 23న తీర్పు రిజర్వ్ చేసింది సుప్రీంకోర్టు. అవివాహితులే కాదు వివాహితులైన మహిళలందరూ చట్టం ప్రకారం సురక్షితమైన అబార్షన్ హక్కు ఉందని అత్యున్నత సుప్రీంకోర్టు పేర్కొంది. భారతదేశంలో అబార్షన్ చట్టం ప్రకారం వివాహితులు, అవివాహిత మహిళలు అనే తేడా లేదని సుప్రీంకోర్టు పేర్కొంది.ఆధునిక కాలంలో చట్టం 3లో

## మెడికల్ విద్యార్థులకు శుభవార్త

### బి కేటగిరీలో 85శాతం స్థానిక విద్యార్థులకే కేటాయింపు

### కేంద్రం ఉత్తర్వులతో తెలంగాణ విద్యార్థులకు మేలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వైద్య విద్యార్థులకు శుభవార్త చెప్పింది. వెయ్యికి పైగా తెలంగాణ విద్యార్థులకు ఎంబీబీఎస్ బీ కేటగిరి సీట్లు కెటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. బీ కేటగిరీ సీట్లలో 85శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించనుంది. ఇక నుంచి కేవలం 15 3లో



## రాష్ట్రానికి మరో విదేశీ భారీ పెట్టుబడి

### రూ. 300 కోట్లతో ష్నైనడైర్ కంపెనీ ఏర్పాటు

### శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్

3లో

## అటవీ భూమలు సమస్యతో అభివృద్ధికి అడ్డంకి

### శ్రీశైలం భూములపై మంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** శ్రీశైలంలో వైభవంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. అటవీశాఖ భూముల కారణంగా శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని, సమస్య గురించి అటవీ, రెవెన్యూ మంత్రులు పెద్దిరెడ్డి, ధర్మానతో భేటీ అయ్యామని చెప్పారు. 1967లో 115 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖకు అప్పగించిందని అయితే హద్దులు నిర్ధారించకపోవడంతో అటవీశాఖతో దేవాదాయశాఖకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.'అక్టోబర్ నెలాఖరులోగా సర్వే పూర్తి చేసి హద్దులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. శ్రీశైలంలో చౌల్ట్రీల నిర్వహణను దేవాలయ బోర్డు పరిధిలోకి తీసుకువచ్చే విధానాన్ని పరిశీలిస్తున్నాం. విజయవాడ దుర్గ గుడిలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు ఎలాంటి అవమానం జరగలేదు. అర్చకులు - పోలీసుల మధ్య ఎలాంటి వివాదం చోటుచేసుకోలేదు' అని స్పష్టం చేశారు. మూలా నక్షత్రం రోజున లక్షల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉండడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.



## నేడు యాదాద్రికి సిఎం కెసిఆర్ రాక

### సతీసమేతంగా రానున్న కెసిఆర్


### స్వామివారి గోపురానికిబంగారం సమర్పించేఛాన్స్

2లో

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం కోసం బంగారం విరాళం ఇవ్వనున్నారు. సతీసమేతంగా యాదాద్రికి రానున్న సీఎం కేసీఆర్

## పాపులర్ ఫ్రంట్ ట్విట్టర్ ఖాతా తొలగింపు

### ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడడంతో చర్యలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాఅధికారిక ఖాతాను ట్విట్టర్ తొలగించింది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పీఎఫ్ఐతోపాటు దాని ఎనిమిది అనుబంధ సంఘాలపై కేంద్ర ప్రభుత్వం ఐదేండ్లపాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. దీంతోపాటు పాపులర్ ఫ్రంట్‌కు సంబంధించిన 3లో

## దేశాన్ని దోచుకునేందుకే జాతీయపార్టీ

### కెసిఆర్ తీరుపై మండిపడ్డ మధుయాష్కీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** తెలంగాణను దోచుకోవడమే గాకుండా సర్వనాశనం చేసిన కేసీఆర్ ఇక దేశాన్ని దోచుకునేందుకే రెడీ అవుతున్నారని,అందుకే జాతీయ పార్టీ పెట్టబోతున్నారని కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీగౌడ్ ఆరోపించారు. ప్రధాని మోడీకి మేలు చేయడానికే కేసీఆర్ జాతీయ పార్టీ పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ జాతీయ 3లో

## అశోక్ గెహ్లోట్‌కు సోనియా క్లాస్



- అధ్యక్ష రేసు నుంచి అశోక్ ఔట్
- సిఎం పదవికూడా ఉంటుందో లేదో తెలియదు
- భేటీలో గట్టిగానే క్లాస్ పీకిన అధినేత్రి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి రేసులో ముందున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చెక్ పెట్టారు. బుధవారం సాయంత్రం నుంచి పడిగాపులు కాసిన గెహ్లోట్‌కు ఎట్టకేలకూ అపాయింట్‌మెంట్ ఇచ్చిన సోనియా ఆయన్ను గట్టిగా మందలించారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలోనే క్లాసు పీకారు. ఇటీవల రాజస్థాన్‌లో గెహ్లోట్ వర్గీయులు ఓవర్ యాక్షన్ చేయడం, తాను ఏమీ చేయలేనంటూ గెహ్లోట్ చేతులెత్తేయడంపై సోనియా మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న వేళ రాజస్థాన్ అసమ్మతి.. పార్టీకి చెడ్డపేరు తెచ్చిందని సోనియా కన్నెర్ర చేశారు. గంటకు పైగా జరిగిన సమావేశంలో సోనియా అన్ని 3లో

## ఢిల్లీలో ప్రశంసలు..గల్లీలో విమర్శలు



### కేంద్ర మంత్రుల తీరుపై మండిపడ్డ మంత్రులు

### మిషన్ భగీరథకు నిధులు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** తెలంగాణ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను దిల్లీలో ప్రశంసిస్తూ గల్లీలో విమర్శలు చేస్తున్న కేంద్ర మంత్రులు... దమ్ముంటే రాష్ట్రానికి నిధులిచ్చి వాటా గురించి మాట్లాడాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఓ వైపు అవార్డులు ఇస్తూనే మరోవైపు ప్రభుత్వ పనితీరు బాగోలేదని, అవినీతి అని గల్లీల్లో రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. ఇప్పటికే నాలుగు తెలంగాణ పథకాలను కేంద్రం కాపీ కొట్టిందన్న ఆయన... మిగిలిన పథకాలను కూడా కాపీ కొట్టి ఉచితవిద్యుత్, రైతుబంధు లాంటి వాటిని దేశవ్యాప్తంగా 3లో



## ఆర్మీ జవాన్లతో కలసి ఆడిపాడిన రాజ్‌నాథ్

### వారి వల్లనే దేశం సురక్షితంగా ఉందని వ్యాఖ్య

3లో

## ఎనుమాముల మార్కెట్లో మిర్చికి రికార్డు ధర

### క్వింటాల్ మిర్చి రూ.90 వేల ధర పలకడంతో రైతులు హర్షం



**వరంగల్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మిర్చి రైతులపై కాసుల వర్షం కురిపిస్తోంది. కొన్నాళ్లుగా మిర్చి ధరలు పెరుగుతూ కనిపిస్తున్నా.. ఇవాళ మాత్రం కొత్తపుంతలు తొక్కింది. తాజాగా దేశీరకం మిర్చి... మార్కెట్ చరిత్రలోనే రికార్డు ధరను నమోదు చేసింది. క్వింటాల్ మిర్చి రూ.90 వేల ధర పలకడంతో 3లో

## సోనియా అపాయింట్‌మెంట్ కోసం ఢిల్లీలో గెహ్లాట్ పడిగాపులు

### నేడు నామినేషన్ వేయనున్న దిగ్విజయ్ సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేసేందుకు నేటితో అంటే 30న గడువు ముగియనుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. 30 నామినేషన్ వేస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీపడతారా లేక ముగ్గురా అని అడిగిన ప్రశ్నకు అక్టోబర్ నాలుగున 3లో

## చర్లగూడెం నిర్వాసితుల ఆందోళన ఉధృతం

### మునుగోడులో ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

**నల్లగొండ, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ధర్నా చేయడానికి వస్తున్న చర్లగూడెం ప్రాజెక్టు భూనిర్వాసితులను మునుగోడు రాకుండా పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. తాము ఓట్లేస్తేనే కేసీఆర్ గెలిచిండన్న నిర్వాసితులు... తమ భూములు గుంజుకుండని ఆరోపించారు. తమకు న్యాయం చేస్తలేడు అంటూ నిర్వాసిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజులుగా మర్రిగూడెం మండల కేంద్రంలో దీక్ష చేస్తున్నా అధికారులు గానీ, అధికార పార్టీ గానీ, మంత్రి గానీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే మునుగోడు నియోజకవర్గం కేంద్రంగా ఆందోళన చేయడానికి వస్తోన్న నిర్వాసితులను పోలీసులు అడ్డుకున్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 3లో

## సంపాదకీయం

# విభజన సమస్యలపై ఎందుకీ నిర్లక్ష్యం !

కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో మోడీ ప్రభుత్వంముందునుంచీ పెదధోరణినే అనుసరిస్తోంది. గొప్పలు చెప్పడం తప్ప పెద్దగా ఉపయోగకరమైన పనులు చేయలేకపోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల కు సంబంధించి అనేక విభజన అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. మొన్నటి కేంద్ర హోంశాఖ సమావేశంలో వీటిపై భారీగా కసరత్తు చేస్తాయని ఇరురాష్ట్రాలు భావించాయి. అయితే పనులు చేయకపోగా ఎదురు దాడిని ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకుంటున్న తీరు బాధాకరం. ఎపికి సంబంధించి పోలవరం విష యంలో స్పష్టత లేదు. నిధులను కేటాయించక పోవడం, పర్యవేక్షణ కొరవడడం వల్ల ఎనిమిదేళ్లుగా అది ముందుకు కదలడం లేదు. అలాగేరాజధాని అమరావతి విషయంలోనూ కేంద్రానికి ఓ స్పష్టత లేదు. ఇకపోతే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకంలో మరింత దుందుడుకుగా వ్యవహరిస్తోంది.విభజన చట్టంలో ఇచ్చినహామీ మేరకు విశాఖ రైల్వేజోన్ వ్యవహారంలోనూవెనకడుగు వేస్తోంది. నిజానికి ఏ సంస్థను స్థాపించినా అది దేశ సొత్తు అవుతుందన్న భావన లేదు.అభివృద్ధికి అదొక గమ్యం అని గుర్తించడం లేదు. తెలంగాణ విషయంలోనూ ఇదే ధోరణితో ఉంది. గిరిజన విశ్వవిద్యాలయం,ఏడు మండలాల విలీనం, బయ్యారం ఉక్కు తదితర అంశాలన్నీ పెండింగ్‌లోనే పెట్టారు. ఇవేవీ జగన్‌కో లేదా కెసిఆర్ ఇంటి కోసమో ఇవ్వండ లేదు. దేశ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రాల్లో ఏర్పాటుచేస్తున్న సంస్థలుగా గుర్తించడం లేదు.దేశ హితం కోరి పాలకులు అడుగువేయాలి. రాజకీయమంటే అంకిత భావంతో దేశ అభివృద్ధిలో బాగస్వా మ్యం కావడం. ప్రజలను దేశం కోసం ప్రభావితం చేయడం కావాలి. అభివృద్ధి అన్నదే నినాదంగా రాజకీయాలు నడవాలి. నీతి ఆయోగ్ సందర్భంగా ఇవే లక్ష్యాలను ప్రధాని మోడీ సెలవిచ్చారు. అన్ని ప్రాంతాలను సమంగా చూస్తూ అభివృద్ధి చేసుకుంటూ పోతేనే దేశంలో అసమానతలు తొలగిపోతాయి. అలాగే యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలి. మెచ్చుకోలు ప్రసంగాల తో కాకుండా పక్కా ప్రణాళిక, అందుకు తగ్గట్లుగా కార్యాచరణ లక్ష్యంగా పాలన సాగాలి. 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు దాటినా ఇంకా ఆకలి, అవిద్య, అనారోగ్యాలు, పర్యావరణ సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. నేటికీ ప్రజలు ఉపాధి కోసం గ్రామాలను వదిలి పట్టణాలకు వలసలు పోతున్నారు. దీనికి కారణం ఏంటన్నది ఆలోచన చేయాలి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాకారం చేసుకోవాలంటే కఠిన శ్రమ తప్పదు. తమ కలలు, ఆకాంక్షలు, అదర్శాలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యం యువతలో కలిగించాలి. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినా ఇప్పటికీ పౌష్టికాహారలేమి కారణంగా వ్యాధుల బారిన పడుతున్నాం. సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరికీ అందేలా చేయగలగాలి. ఇదే మనముందున్న సవాల్. మన పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి, దేశ భవిష్యత్తుకు ఇది చాలి ముఖ్యం. అంతెందుకు నీతి ఆయోగ్ లక్ష్యాలు వెనక్కి పోయాయి. గ్రామాల అభివృద్ధితో పాటు, రాష్ట్రాలకు నిధులు విడుదల చేయడం ద్వారా సమాన వాటా కల్పిస్తామని నీతి ఆయోగ్ ఏర్పడ్డ తొలినాళ్లలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. అలాగే రాష్ట్రాల భాగస్వామ్యం కూడా కనిపించడం లేదు. కేంద్రం, రాష్ట్రాలు కలసి ముందుకు సాగాలన్న ఆకాంక్షల మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. దీంతో రాష్ట్రాలకునిధుల విడుదలలోనూ, సమిష్టి నిర్ణయాల్లో భాగస్వాములను చేయడంలోనూ కేంద్రం విఫలమయ్యింది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించి ఇప్పుడు ముందుకు సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.ప్రణాళికాసంఘం స్థానంలో దీనిని ఏర్పాటు చేసిన మోడీ దీనితో సాధించిందేమిటో తెలియడం లేదు. కేవలం కాంగ్రెస్ మీద కక్షతో దీనిని రద్దు చేశారన్న భావన వస్తోంది. శక్తివంతమైన రాష్ట్రాలతోనే శక్తివంతమైన దేశం అనే విశ్వాసానికి అనుగుణంగా కేంద్రం పనిచేయడం లేదు.ఆయా రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వాలు ఉన్నాయన్నది ముఖ్యం కాదు. నీతి ఆయోగ్ లక్ష్యాల మేరకు పనిచేస్తుందా లేదా అన్న చర్చ చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలి. బిజెపి పాలకులు కొత్త ఒరవడిని సృష్టిస్తారని అంతా అనుకున్నారు. కానీ గతంలో ఉన్న ప్రణాళికా సంఘం కన్నా అధ్వాన్నంగా, కాంగ్రెస్ మూసలోనే నడుస్తు న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై గొప్పలు చెప్పిన ప్రధాని ఇప్పుడు అందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నిధులు విదిల్చడ మనేది ఫెడరల్ విధానంలో భాగంగా చూడడం లేదు. భారతదేశంలో గ్రామస్వరాజ్యం రావాలని గాంధీజీ కలలు కన్నప్పటికి ఆయన సారథ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అర్ధ దశాబ్దం పాలించినా అది సాకారం కాలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామస్వరాజ్యం సిద్ధించగలదు. గ్రామాలు బాగుపడితేనే దేశం ఆర్థికంగా పటిష్టం అవుతుంది. అందుకు పాలకులు నడుం బిగించాలి. ఆ దిశగా కార్యక్రమాలు చేయాలి. అయితే కేంద్రంలో తమకు బలముందన్న ధోరణిలో మోడీ రాష్ట్రాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్లనే ఇలా చేస్తున్నారని తెలుస్తోంది. ఒక జాతిగా మనం సాధించింది ఎంతో ఉంది. అయితే చేయాల్సిందీ చాలా ఉంది.ఇటీవలి కాలంలో దేశంలో జరుగుతున్న ఆందోళనలు, వివిధ సమస్యలను దృష్టిలో పెట్టుకుని మన విధానాలు మారాలి. మానవ వనరులపై మనం పెట్టుబడి పెట్టాల్సిందన్న రాష్ట్రపతి సూచనలు పాలకులకు కనువిప్పు కావాలి. తమలాంటి నేపథ్యం నుంచి వచ్చినవారిని ఆదుకునేందుకు ప్రజలంతా కృషి చేయాలి. సాధ్యమై నంత తక్కువ వ్యవధిలో పేదరికాన్ని నిర్మూలించడం మన పవిత్ర కర్తవ్యమని గుర్తించాలి. నేతలు, రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్న దేశాన్ని సాధించడానికి మనం పాటుపడాలి. వ్యవస్థలన్నీ క్రమశిక్షణతో వ్యవహరిస్తూ నైతిక రుజువర్తనతో మెలగాల్సి ఉంది. నిజాయతీతో, క్రమశిక్షణతో తమ పరిధులు గుర్తెరిగి పనిచేయాలి. డిజిటల్ ఆర్థిక రంగం, రోబోటిక్స్, యాంత్రికీకరణ యుగానికి తగ్గట్టుగా విద్యా వ్యవస్థను మార్చాల్సిన ఆవశ్యకత ఉంది. ఇవన్నీ సాకారం కావాలంటే క్షేత్రస్థాయి సంస్కరణలు అవసరం. అప్పుడే పురోగతి సాధ్యం అవుతుంది.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# మిషన్ భగీరథకు నిధులు కేటాయించాలి: కెటిఆర్




**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం మిషన్ భగీరథకు జాతీయ అవార్డు రావడంపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని గ్రామీణ ఆవాసాలకు సురక్షిత తాగునీరు సరఫరా చేస్తున్నందుకు గాను ఈ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్టాన్ని గుర్తించిన కేంద్రానికి మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. రూ. 19 వేల కోట్లు ఇవ్వాలన్న నీతి ఆయోగ్ సిఫార్సులను కేంద్రం గౌరవించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# శరన్నవరాత్రులతో సదడిగా ఆలయాలు

### అమ్మవారి ఆలయాలకు పెరుగుతున్న రద్దీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** దసరా నవరాత్రలు, బతుకమ్మలు, పలుచోట్ల శరన్నవరాత్రలు కారణంగా లయాల్లో కొత్త శోభ సంతరించుకుంది. ప్రజలు దైవ దర్శనం కోసం ఆలయాలకు పోటెత్తారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆలయాలూ భక్తులతో కిటకిటలాడు తున్నాయి. తెలంగాణలో బాసర,కాళేశ్వరం, ధర్మపురి, వేములవాడ, యాదాద్రి,జోగులాంబ ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేపట్టారు. అలాగే శ్రీశైలం, కాళహస్తి, బెజవాడ, తదితరాలయాల్లోనూ భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ దృష్ట్యా విజయవాడ కొండపైకి వాహనాలను అనుమతించడం లేదు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి దర్శనానికి అనుమతినిచ్చారు. అమమవారిని దర్శించుకోటానికి భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయానికి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. శరన్నవరాత్రులను పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

# నేడు యాదాద్రికి సిఎం కెసిఆర్ రాక

(మొదటి పేజి తరువాయి)
లక్ష్మీనారసింహుడికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. యాదాద్రి క్షేత్రంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని పరిశీలించే అవకాశం కూడా ఉంది. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.యాదాద్రి గోపురానికి బంగారు తాపడం కోసం విరాళాలు ఇవ్వాలని ఆలయ నిర్మాణ సమయంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు, భక్తులు... స్వామివారికి పసిడి సమర్పించారు. సీఎం కేసీఆర్ రేపు బంగారాన్ని విరాళం ఇవ్వనున్నారు. ఆలయ ప్రారంభోత్సవం తరువాత కేసీఆర్ యాదాద్రి రావడం ఇదే తొలిసారి. ఉదయం 11 గంటలకు యాదాద్రికి సీఎం కేసీఆర్ వెళ్లనున్నారు. జాతీయ పార్టీ ప్రకటించే ముందు లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలుస్తోంది. అక్టోబర్ 5వ తేదీన తెలంగాణ భవన్ లో టీఆర్ఎస్ ఎల్పీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో జాతీయ పార్టీపై కార్యవర్గం తీర్మానం చేయనుంది. కేసీఆర్ మొత్తం నాలుగు పేర్లను పరిశీలిస్తున్నారు. వీటిలో భారతీయ రాష్ట్ర సమితి పేరుకే సీఎం కేసీఆర్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. 5వ తేదీకి ముందే సిద్దిపేట జిల్లా కోనాయపల్లి వెంకటేశ్వర స్వామిని కూడా కేసీఆర్ దర్శించుకోనున్నారు. అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 1న వరంగల్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా వరంగల్‌లో ప్రతిమ ఆస్పత్రిని సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై అధికారులతో కేసీఆర్ సమీక్షించే అవకాశం ఉంది. అక్టోబర్ 2న గాంధీ ఆస్పత్రి ఆవరణలో గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అక్టోబర్ 2న కేసీఆర్ ప్రసంగంపై సర్వాత్రా ఆసక్తి నెలకొంది.

# కెసిఆర్ సంకల్పంతోనే బంగారు తెలంగాణ

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### బిజెపి నేతలకు మంత్రి వేముల సూచన



**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** సిఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందని మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి అన్నారు. అనేక కార్యక్రమాలతో ఇవాళ తెలంగాణ అన్నపూర్ణగా మారి, రైతుల సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగు నీరు లక్ష్యంగా ప్రాజెక్టుల రీడిజైన్ చేసి నిర్మిస్తుంటే బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు జల రాజకీయం చేసాయని ఆక్షేపించారు. ఇకపోతే కాళేశ్వరానికి జాతీయ హోదా ఇచ్చివుంటే బిజెపి పరపతి పెరిగేదన్నారు. కానీ ఇవ్వకుండా విమర్శలు చేయడం ఎంతవరకు సబబని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులను రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. కోటి ఎకరాలకు సాగునీరే లక్ష్యంగా ప్రాజెక్టులు కడుతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. మరో 20 ఏళ్ల పాటు టీఆర్ఎస్ పార్టీ గెలిచి అధికారంలో ఉండి రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని కొనియాడారు. ఇకపోతే ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ నేతలు జలరాజకీయాలు మానుకోవాలని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీటిని అందించి రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీటితో చెరువులు, కుంటలను నింపి ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పల్లె ప్రగతి ప్రణాళికతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. జిల్లాల్లో రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్కారు ముందుకు వెళ్తున్నది. ఇప్పటికే ప్రాజెక్టుల పూర్తిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టి పెట్టారు. పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. సాగునీటి పారుదలశాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఏజెన్సీల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టారు. పనులు పూర్తి చేసి.. రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారని అన్నారు. కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారు తెలంగాణను సందర్శించడమే గాకుండా ఇక్కడి అభివృద్ధిని గుర్తించాలని మంత్రి వేముల సూచించారు. విమర్శలను పక్కనపెట్టి అభివృద్ధికి దోహదపడాలన్నారు.

# పల్లె ప్రగతికి అవార్డులు ప్రోత్సాహం

### తెలంగాణ అభివృద్ధిలో నూతన ఒరవడ

### అవార్డులతో పాటు నిధులనూ ఇవ్వాలి

### పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా, స్వచ్ఛ గ్రామాలను తయారు చేసుకోవాలన్న సంకల్పంతో చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమం తెలంగాణలో మంచి ఫలితాలను సాధించిందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేంద్రం ఇస్తున్న అవార్డులే ఇందుకు నిదర్శనమన్నారు. అవార్డులతో పాటు నిధులు కూడా విడుదల చేస్తే మరిన్ని ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. ప్రజలను గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములను చేయడం, గ్రామాల పారిశుద్యా నికి ప్రాధాన్యం ఇవ్వడమన్న సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచి ఎక్కడికక్కడ తమ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలన్నారు. నిజానికి ప్రజల భాగస్వామ్యం లేకుండా చేసే ఏ కార్యక్రమం కూడా విజయం సాధించదు. ఇది గమనించిన సిఎం కెసిఆర్ వారిని భాగస్వాములను చేసే సంకల్పంతో దీనిని విజయవంతం చేశారు. గ్రామాలను మెరుగుపరచడానికి అంకితభావం, కట్టుబాటు, చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. గ్రామాలను అభివృద్ధ ఇచేయడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ తీసుకున్న ఈ కార్యక్రమంతో గ్రామాల్లో గణనీయమైన మార్పులు వస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో వివిధ సమస్యలను దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిమంత్రం కావాలి. ఇంత వరకు డంపింగ్ యార్డులు, వైకుంఠధామాల నిర్మాణం ప్రారంభించని గ్రామాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం చేయబోతున్నామని అన్నారు. అలాగే ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామస్వరాజ్యం సిద్ధించ గలదు. గ్రామాలు బాగుపడితేనే దేశం ఆర్థికంగా పటిష్టం అవుతుంది. గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటాయి. పల్లెలు పచ్చగా ఉంటేనే రోగాలు దరిచేరవు. ఈవిషయాన్ని గమనించిన సిఎం కెసిఆర్ పల్లెలను ప్రగతి బాటన పరుగులు పెట్టించే లక్ష్యంతో గ్రామప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఎర్రబెల్లి అన్నారు. విద్యతో పాటు విజ్ఞానం కూడా అందరికీ చేరేలా చూడాలని కెసిఆర్ తెలిపారు. వ్యవసాయంతో సహా గ్రామాల వికాసానికి చర్యలు చేపట్టారు. గ్రామాలను పరిపుష్టం చేసే దిశగా అనేక కార్యక్రమాలు సాగుతున్న తీరు ఇరత రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణలో మిషన్ కాకతీయ,మిషన్ భగీరత కార్యక్రమాలు విజయవంతం అయి వాటి ఫలాలను ప్రజలు అందుకుంటున్నారని అన్నారు. నిరంతర విద్యుత్ రావడంతో గ్రామాల్లో పరిస్థితి మారింది. వ్యవసాయానికి పెద్ద ఎత్తున కృషి జరుగుతోంది. అందుకే కంది,మిర్చి, పసుపు పంటల దిగుబడి పెరిగింది. వరి ధాన్యం దిగుబడులు పెరుగుతున్నాయి. బీళ్లు బారిన తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో, గొంతెండుతున్న జనం కష్టాలను తీర్చాలన్న సంకల్పంతో ప్రారంభించిన పథకాలు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలని ఎర్రబెల్లి అన్నారు. ముందుకు తీసుకువస్తున్నామని మంత్రి వివరించారు.

# సహకార వ్యవస్థను పటిష్టంచేశాం

### వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రంలో సహకార వ్యవస్థను పటిష్టం చేశామని, ధాన్యం కొనుగోళ్లు సహకార సంఘాలకు అప్పగించిన తర్వాత అవి బలపడ్డాయని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి మంత్రి హాజరయ్యారు. గోపాల్ పేట మండలం మున్ననూర్ గ్రామంలో పింఛన్లు, బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన అనంతరం చెన్న కేశవ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సహకార రంగం అప్పులు ఇవ్వడానికి ఏర్పాటు చేయలేదు. అప్పుల ఊబి నుంచి రైతాంగాన్ని బయట పడేయడానికి ఏర్పాటు చేసిందన్నారు. ఇన్నేండ్లలో ఏ పాలకుడు రైతు గురించి ఆలోచించ లేదు. తెలంగాణ రాష్ట్రంలో రైతు ఇంటికి వెళ్లి రైతుబంధు పథకం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి దేశం ఆశ్చర్యపోతుందన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేస్తాం. వ్యాపారులకు రుణం ఇచ్చే స్థాయికి రైతులు ఎదగాలి అన్నది ప్రభుత్వ ఆలోచన అన్నారు. రైతులు పంటల మార్పిడి మీద దృష్టి సారించాలన్నారు.పేదలు ఆర్థికాభివృద్ధి సాధించే విధంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# సర్టిఫికెట్ కోసం వచ్చిన యువతితో అసభ్యప్రవర్తన

### రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడిచేసిన తల్లిదండ్రులు

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** సర్టిఫికెట్ కోసం వచ్చిన యువతితో అసభ్యంగా ప్రవర్తించాడో అధికారి. ఆగ్రహించిన యువతి బంధువులు సదరు అధికారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. స్థానికంగా ఉండే ఓ యువతి సర్టిఫికెట్ కోసం కొన్ని రోజులుగా తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతోంది. ఈ క్రమంలోనే రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ విజయ్‌ను సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ యువతి కోరింది. అయితే రేపు మాపు అంటూ ఆ అధికారి సర్టిఫికెట్ ఇష్యూ చేయకుండా తాత్సారం చేయసాగాడు. ఈ క్రమంలోనే బుధవారం కార్యాలయానికి వచ్చిన ఆ యువతి రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ను సర్టిఫికెట్ ఇవ్వాలని బతిమిలాడింది. అయితే సర్టిఫికెట్ కావాలంటే తనను ఒంటరిగా కలవాలని ఆ అధికారి కండిషన్ పెట్టాడు. ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో షాక్ తిన్న యువతి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తిరిగి ఆ యువతి తల్లిదండ్రులను వెంటబెట్టుకొని ఇవాళ మళ్లీ తహసీల్దార్ ఆఫీస్ కు సర్టిఫికెట్ కోసం వచ్చింది. రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ విజయ్ ను సర్టిఫికెట్ ఇవ్వాలని మరోసారి బతిమిలాడింది. అయితే తన ప్రవర్తనను ఏమాత్రం మార్చుకోని ఆ అధికారి మళ్లీ ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో అక్కడే ఉన్న యువతి తల్లిదండ్రులు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ విజయ్‌ను గల్లా పట్టుకొని ఎమ్మార్వో వద్దకు లాక్కెళ్లారు. ఎమ్మార్వో ముందే ఆ అధికారిని చితకబాదారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# 15నుంచి బండి యాత్ర

### భైంసా నుంచి కరీంనగర్ వరకు నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** అక్టోబర్ 15 నుంచి బండి సంజయ్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర మొదలు కానుంది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర 5వ విడత అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. నిర్మల్ జిల్లా భైంసా నుంచి కరీంనగర్ వరకు పాదయాత్ర సాగనుంది. బాసర అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బండి సంజయ్ భైంసా నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు.బండి సంజయ్ ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 48 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,260 కిలోమీటర్ల మేర పాదయాత్రను పూర్తి చేశారు. గతేడాది ఆగస్టు 28న చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి తొలి విడత పాదయాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే.

# అరణ్యభవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** తెలంగాణ పూల జాతర బతుకమ్మ పండుగ సంబురాలను అరణ్య భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అటవీ శాఖ అధికారిణులు, సిబ్బంది ఉత్సాహంగా సంబురాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలకు లయబద్ధంగా నాట్యం చేస్తూ అలరించారు. అలాగే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డొబ్రియల్, ఇతర అధికారులు కూడా వారితో ఆడి పాడారు. ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో ప్రశంసలు..గల్లీలో విమర్శలు



(మొదటి పేజి తరువాయి) అమలు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలపై కేంద్ర మంత్రులు ఢిల్లీలో ప్రశంసలు గుప్పించి.. గల్లీల్లో మాత్రం విమర్శలు చేయడం సరికాదన్నారు. ఒక వైపు అవార్డులు ఇస్తూనే.. మరో వైపు అవినీతి జరిగిందని కేంద్ర మంత్రులు అనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా అవార్డులు ఇస్తూ.. గల్లీలో రాజకీయ విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. 15వ ఆర్థిక కమిషన్ ఇచ్చిన నివేదికలను కేంద్రం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రాజకీయాలు చేయాలనుకుంటే నిధులు ఇచ్చి మాట్లాడాలి.. విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ఆఫీసులో మంత్రి హరీశ్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. మిషన్ భగీరథ పథకానికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కాలంలో సర్పంచ్‌లు బోర్లు రిపేర్ చేయడానికే పరిమితం అయ్యేవారని గుర్తు చేశారు. ఎనిమిదేండ్ల టీఆర్ఎస్ పాలనలో నీళ్లు, కరెంట్ సమస్యలు లేవన్నారు. పాదయాత్రలు, సైకిల్ యాత్రలు, మోకాళ్ల యాత్రలు చేస్తున్న నాయకులకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. క్వాలిటీ, క్వాంటిటీ, రెగ్యులారిటీ తెలంగాణ ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. దేశమంతా తెలంగాణ మోడల్ వైపు చూస్తోందన్నారు. మిషన్ భగీరథ పథకం దేశమంతటా ఆదర్శంగా నిలిచిందని స్పష్టం చేశారు. దేశంలో ఇంకా ఇప్పటికీ 50 శాతం మంది ప్రజలకు తాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. వందకు వందశాతం త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఉద్ఘాటించారు. 2014 వరకు 5 వేల 6 వందల కుటుంబాలకు నీళ్లు వస్తే.. ఇప్పుడు 23 వేల 9 వందల ఇండ్లకు సురక్షిత మంచినీరు అందుతుందన్నారు.కేంద్రం ఎన్ని ఇబ్బందులు సృష్టించినప్పటికీ... అవార్డుల పంటతో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని మిషన్ భగీరథ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. 54లక్షల ఇళ్లకు నీళ్లు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న ఆయన... కేంద్రం అవార్డులు ఇవ్వడమే కాదు నిధులు కూడా ఇవ్వాలని సూచించారు. నిధుల విషయంలో కేంద్రం తెలంగాణను మోసం చేసిందన్న ఎర్రబెల్లి... తెలంగాణ మిషన్ భగీరథను కూడా తామే చేసినట్లు కేంద్రం గొప్పగా చెప్పుకుంటుం దని దయాకర్ రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చినన్ని అవార్డులు ఏ రాష్ట్రానికి రాలేదు. కేంద్రం.. ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు పెట్టినా అవార్డుల పంట పండుతోంది. అన్ని శాఖల్లో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో ఉంది. అసెంబ్లీలో ఇవాళ నీళ్లు, కరెంట్ గురించి మాట్లాడే వ్యక్తి లేరు. 54లక్షల ఇళ్లకు నీళ్లు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. కేంద్రం అవార్డులు ఇవ్వడమే కాదు.. నిధులు కూడా ఇవ్వాలి. నిధుల విషయంలో కేంద్రం తెలంగాణను మోసం చేస్తోందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# సోనియా అపాయింట్‌మెంట్ కోసం ఢిల్లీలో గెహ్లాట్ పడిగాపులు

(మొదటి పేజి తరువాయి) నామినేషన్ల ఉపసంహరణ వరకూ వేచి ఉండాలని దిగ్విజయ్ విలేకరులకు చెప్పారు. మరోవైపు శశిథరూర్ కూడా రేపు నామినేషన్ వేస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. లా ఉంటే నిన్న రాత్రి నుంచి ఢిల్లీలో పడిగాపులు కాస్తున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అపాయింట్‌మెంట్ ఇంకా దొరకలేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గెహ్లాట్ నామినేషన్ దాఖలు చేస్తారా లేదా అనేది ఇంకా తెలియరాలేదు. ఃరాజస్థాన్‌లో తాము సూచించే వ్యక్తినే సీఎం చేయాలని అశోక్ గెహ్లాట్‌తో పాటు ఆయన వర్గీయులు చేసిన ఓవరయాక్షన్‌పై సోనియా గుర్రుగా ఉన్నారు. తాను కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్తే తన ప్రత్యర్థి సచిన్ పైలట్‌ను మాత్రం సీఎంను చేయవద్దని గెహ్లాట్ కోరుతున్నారు. అంతేకాదు కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడెవరో తేలేదాకా అంటే అక్టోబర్ 19 వరకూ రాజస్థాన్ సీఎం ఎవరనేది తేల్చవద్దని కూడా గెహ్లాట్ కోరుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. సోనియా కుటుంబ సభ్యులు కాకుండా బయటివారే కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలని రాహుల్ గాంధీ కోరుతున్నారు. అందుకే ఆయన నామినేషన్ వేయడం లేదు.

# పాపులర్ ఫ్రంట్ ట్విట్టర్ ఖాతా తొలగింపు

(మొదటి పేజి తరువాయి) వెబ్‌సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేయాలని సంబంధిత సంస్థలను కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దీంతో పీఎఫ్ఐ అధికారిక అకౌంట్‌ను ట్విట్టర్ నిలిపివేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పీఎఫ్ఐని బ్యాన్ చేస్తున్నట్టు హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉపా చట్టం కింద పీఎఫ్ఐతో పాటు దాని అనుబంధ సంస్థలు రెహాబ్ ఇండియా ఫౌండేషన్, క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, ఆలిండియా ఇమామ్స్ కౌన్సిల్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్, నేషనల్ వుమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ రెహాబ్ కేరళ ఫౌండేషన్‌పై నిషేధం విధిస్తున్నామని పేర్కొన్నది. 'స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందినవారే పీఎఫ్ఐ వ్యవస్థాపక సభ్యులు. వీరికి నిషేధిత జమాత్ ఉల్ ముజాయిద్దీన్ బంగ్లాదేశ్ (జేఎంబీ)తో సంబంధాలు ఉన్నాయి. అంతేకాదు.. ఐఎస్ఐఎస్‌తోనూ లింకులు ఉన్నాయి. పీఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థలు దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయి. దేశంలో అసాంఘిక చర్యలకు పాల్పడేలా చేస్తున్నాయి'అని తెలిపింది. ఉత్తరప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ ప్రభుత్వాలు కూడా పీఎఫ్ఐపై నిషేధానికి సిఫారసు చేశాయని గుర్తుచేసింది. కేంద్రం నిర్ణయంతో ఆ సంస్థకు చెందిన ఆస్తులు సీజ్ కానున్నాయి. బ్యాంక్ అకౌంట్లన్నింటినీ ఫ్రీజ్ చేస్తారు. కాగా, వారం రోజులుగా పీఎఫ్ఐ కార్యాలయాలు, సభ్యుల ఇండ్లపై ఎన్ఐఏ, రాష్ట్రాల పోలీసు బృందాలు దాడులు నిర్వహించి, వందల మందిని అదుపులోకి తీసుకొన్న విషయం తెలిసిందే.

అనేది వ్యక్తుల హక్కులకు

# మెడికల్ టర్మినేషన్ కేసులో సుప్రీం సంచలన తీర్పు



(మొదటి పేజి తరువాయి) వివాహం ఒక ముందస్తు షరతు అనే భావనను తొలగిస్తోందని సుప్రీం పేర్కొంది. పరస్పర అంగీకారంతో 24 వారాల గర్భాన్ని మహిళలు తొలగించుకోవచ్చని పేర్కొంది. పెళ్లికాకుండా గర్భం దాల్చే విషయంపై సుప్రీం విచారణ చేపట్టింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ పరిధిలో పెళ్లి కాని మహిళలను కూడా చేర్చవచ్చని తెలిపింది. మణిపూర్ కు చెందిన 25 ఏళ్ల యువతి 24 వారాల గర్భవతి. సహజీవనం చేసిన వ్యక్తి పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో.... ఆమె అబార్షన్ చేసుకునేందుకు అనుమతివ్వాలంటూ కోర్టుకు వెళ్లింది. దీనిపై జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 2021లో సవరించిన చట్టంలోని నిబంధనలతో సెక్షన్ 3కి వివరణలో భర్త అనే పదానికి బదులుగా భాగస్వామి అనే పదం ఉందని గుర్తుచేసింది. ఇది పెళ్లి కాని వారికి కూడా వర్తించేలా.. చట్టసవరణకు పార్లమెంట్ కూడా ఆమోదం తెలిపిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వైవాహిక అత్యాచారాన్ని కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. భార్య సమ్మతి లేకుండా భర్త ఆమెతో బలవంతంగా కలిస్తే..అది కూడా అత్యాచారం కిందకే వస్తుందని స్పష్టం చేసింది. అది బలవంతపు గర్భధారణ కిందకు వస్తుందని తెలిపింది. ఇలాంటి గర్భధారణల నుంచి మహిళలను కాపాడాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చట్టంలో అత్యాచారానికి అర్థంలో వైవాహిక అత్యాచారాన్ని కూడా చేర్చాల్సిన అవసరముందని తెలిపింది.

# మెడికల్ విద్యార్థులకు శుభవార్త

(మొదటి పేజి తరువాయి) శాతం మాత్రమే ఓపెన్ కోటాలో సీట్లు భర్తీ చేయనున్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల నిబంధనలు సవరిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ విద్యార్థులకే మెజారిటీ సీట్లు లభించేలా కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. బీ కేటగిరీలో 952 సీట్లు ప్రత్యేకంగా తెలంగాణ విద్యార్థుల కోసం కేటాయించింది. రాష్ట్రంలో 2022-23 వైద్యవిద్యా సంవత్సరానికి ప్రభుత్వ రంగంలో కొత్తగా 1200 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నట్లు వైద్యవర్గాలు తెలిపాయి. ఇప్పటికే మహబూబాబాద్, జగిత్యాల, సంగారెడ్డి, వనపర్తి, నాగర్‌కర్నూల్, కొత్తగూడెం వైద్య కళాశాలలకు ఒక్కో దాంట్లో 150 చొప్పున కొత్తగా 900 సీట్లకు అనుమతి లభించింది. రామగుండంలో 150 సీట్లకు అనుమతి ఇవ్వడానికి అంగీకార పత్రాన్ని (లెటర్ ఆఫ్ ఇంటెంట్) జాతీయ వైద్య కమిషన్ ఇప్పటికే పంపించింది. ఇక మంచిర్యాలకు మాత్రమే అనుమతి రావాల్సి ఉంది. ఈ కళాశాలకు కూడా 150 సీట్లు ఇచ్చే అవకాశాలున్నాయి. ప్రైవేటు రంగంలో గత ఏడాది టీఆర్ఆర్, మహావీర్, ఎంఎన్ఆర్ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లను రద్దు చేసిన సంగతి తెలిసిందే. టీఆర్ఆర్, మహావీర్ కళాశాలల విద్యార్థులను ఇతర కళాశాలల్లో సర్దుబాటు చేశారు. ఎంఎన్ఆర్ కళాశాలపై ఇంకా సందిగ్ధత తొలగలేదు. ఈ క్రమంలో 2022-23 వైద్యవిద్యా సంవత్సరానికి సంబంధించి ఈ కళాశాలకు తాజాగా అనుమతులు వచ్చినట్లు తెలుస్తోంది. టీఆర్ఆర్, మహావీర్ కళాశాలల్లోనూ తుదివిడత తనిఖీలు పూర్తి చేసినట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఈ కళాశాలల సీట్లు కొనసాగే అవకాశాలే ఎక్కువని సమాచారం. మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ వైద్య కళాశాలల్లో కలిపి 6,240 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. అఖిలభారత కోటాకు 375 సీట్లు.. జమ్మూ కశ్మీర్ మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ వైద్యకళాశాలల నుంచి సేకరించిన 15 శాతం సీట్లతో నిర్వహించనున్న అఖిలభారతస్థాయి ప్రవేశాల ప్రక్రియను రాష్ట్ర ప్రవేశాల కంటే ముందుగానే నిర్వహిస్తారు. తెలంగాణ నుంచి అఖిలభారత కోటాకు గత ఏడాది 240 ఎంబీబీఎస్ సీట్లు ఇవ్వగా, ఈ ఏడాది సీట్లు పెరగడంతో ఆ సంఖ్య 375కు చేరనుంది. ఈడబ్ల్యూఎస్ కోటాలో 190 సీట్లు రాష్ట్రానికి అదనంగా వస్తాయి. అఖిలభారత కోటాలో రెండు విడతల ప్రవేశ ప్రక్రియల అనంతరం మిగిలిన సీట్లను రాష్ట్రాలకు కేటాయిస్తారు. రాష్ట్ర ప్రవేశాలకు, అఖిలభారత ప్రవేశాలకు వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. జారాష్ట్రస్థాయిలో కన్వీనర్, యాజమాన్య, ప్రవాస భారతీయ కోటా సీట్లను కాళోజీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భర్తీ చేస్తారు. బీ కేటగిరీ సీట్లలో కేటాయించే 35 శాతం సీట్లలో 85 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులకే దక్కేలా అడ్మిషన్ల నిబంధనలు సవరిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనికి సంబంధించి జీవో నెంబర్ 129, 130 లను రిలీజ్ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 24 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని వెయ్యి 68 ఎంబిబిఎస్ సీట్లు అదనంగా తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. రాష్ట్రంలో 20 నాన్ మైనారిటీ, 4 నాన్ మైనారిటీ ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో మొత్తం 3 వేల 750 సీట్లు అందుబాటులో ఉన్నాయి. నాన్ మైనార్టీ కాలేజీల్లో 3 వేల 200 సీట్లు ఉండగా ఇందులో బీ కేటగిరీ కింద 35 శాతం అంటే 11 వందల 20 సీట్లు ఉన్నాయి. ఇప్పటి వరకు వీటికి అన్ని రాష్ట్రాల విద్యార్థులు అర్హులుగా ఉన్నారు. తాజా సవరణతో బీ కేటగిరీలో ఉన్న 35 సీట్లలో 85శాతం సీట్లు అంటే 952 సీట్లు ప్రత్యేకంగా తెలంగాణ విద్యార్థుల కోసం కేటాయిస్తారు. మిగతా 15 శాతం అంటే 168 సీట్లు మాత్రమే ఓపెన్ కోటాలో ఇతర రాష్ట్ర విద్యార్థులు పోటీ పడతారు. ఓపెన్ కోటా కావడంతో ఇందులోనూ తెలంగాణ విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ఇలానే మైనార్టీ కాలేజీలో 25 శాతం బీ కేటగిరీ కింద ఇప్పటి వరకు 137 సీట్లు ఉన్నాయి. తాజా సవరణతో ఇందులోనూ 85 శాతం అంటే 116 సీట్లు ఇక్కడి విద్యార్థులకే దక్కనున్నాయి.

# రాష్ట్రానికి మరో విదేశీ భారీ పెట్టుబడి



(మొదటి పేజి తరువాయి) **హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** రాష్ట్రానికి మరో విదేశీ భారీ పెట్టుబడి వరించింది. ఫ్రెంచ్ కంపెనీ ష్నైడర్.. హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. రూ. 300 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి కేటీఆర్... స్మార్ట్ మ్యానుఫ్యాక్టరింగ్ కోసం ప్రభుత్వంతో కలిసి స్థానిక యువతకు శిక్షణ నివ్వాలని కోరారు. దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేసేందుకు ఫ్రెంచ్ కంపెనీ ష్నైడర్ ముందుకొచ్చింది. ష్నైడర్ ఎలక్ట్రిక్ కొత్త స్మార్ట్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి కేటీఆర్... సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ.300 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఏడాది లోపే తమ నూతన ఫ్యాక్టరీ ప్రారంభించ నున్నట్లు సంస్థ తెలిపింది. స్మార్ట్ మ్యానుఫ్యాక్టరింగ్ కోసం ప్రభుత్వంతో కలిసి స్థానిక యువతకు శిక్షణనివ్వాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్... ప్రముఖ ఫ్రెంచ్ కంపెనీ ష్నైడర్‌ను కోరారు. దేశంలోనే అతి పెద్ద ఫ్యాక్టరీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. స్మార్ట్ మ్యానుఫ్యాక్టరింగ్‌లో స్థానిక యువతకు శిక్షణనిస్తే... ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఒకే రోజు రాష్ట్రంలో 3 ఫ్రెంచ్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని... ఇది సంతోషించే విషయంగా మంత్రి పేర్కొన్నారు. 75?÷÷-నడైర్ ఉత్పత్తులు విదేశాలకు సైతం ఎగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. మరిన్ని ఫ్రెంచ్ సంస్థలు హైదరాబాద్ లో వ్యాపారాన్ని ప్రారంభించాలని కేటీఆర్ కోరారు. ఇండో-ఫ్రెంచ్ ఛాంబర్‌ని ఈ రోజు హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారని పేర్కొన్నారు. 75 శాతం ష్నైడర్ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఏడాదిలోపే సంస్థ తమ నూతన ఫ్యాక్టరీ ప్రారంభించనుంది. స్మార్ట్ తయారీ కోసం ప్రభుత్వంతో కలిసి శిక్షణ ఇవ్వాలని ష్నైడర్ కోరుతున్నాను. ఫలితంగా ష్నైడర్ తో పాటు స్థానిక యువతకు ఉపయోగకరం. ఒకే రోజు రాష్ట్రంలో 3 ఫ్రెంచ్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని

# రైలులో దొంగతనం చేస్తూ పట్టుబడ్డ దొంగ

పాట్నా,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): ఇటీవల బీహార్‌లో కదులుతున్న రైలులో చోరీకి యత్నించి 15 కిలోమీటర్లు కిటికీ వేలాడిన ఓ దొంగ ప్రయాణికులకు పట్టుబడ్డాడు. తాజాగ మరో దొంగ సైతం ఇలాంటి దొంగతనానికే యత్నించి ప్రయాణికుల చేతిలో చావుదెబ్బలు తిన్నాడు. జమాల్‌పూర్..సాహిబ్‌గంజ్ రైలు ఘోమా స్టేషన్ లో ఉండగా..ఓ దొంగ కిటికీలోంచి ప్రయాణికుడి ఫోన్ లాక్కోవడానికి ప్రయత్నించాడు. ప్రయాణికులు వెంటనే అలర్ట్ అయి దొంగను కిటికీలోంచి గట్టిగా పట్టుకున్నాడు. రైలు కదలడంతో విడిచిపెట్టాలని దొంగ ఎంత వేడుకున్నా ప్రయాణికులు విడిచిపెట్టలేదు. కొంతదూరం తర్వాత దొంగను రైలులోకి లాగి చితక్కొట్టారు. తర్వాత అతడిని రైల్వే పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# అశోక్ గెహ్లాట్‌కు సోనియా క్లాస్



(మొదటి పేజి తరువాయి) విషయాలపై నిలదీశారు. రాజస్థాన్ అసమ్మతిని కంట్రోల్ చేయలేని నాయకుడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ఎలా నడపగలరని సోనియా ప్రశ్నించినట్లు తెలిసింది. గెహ్లాట్ తన నమ్మకాన్ని వమ్ముచేశారని కూడా సోనియా అన్నట్లు సమాచారం. సోనియాతో సమావేశం తర్వాత అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల రేసులో లేనని, ఎన్నికల్లో పోటీ చేయబోవడంలేదని స్పష్టం చేశారు. అంతేకాదు తాను సీఎంగా ఉండాలా వద్దా అనేది కూడా సోనియా నిర్ణయిస్తారని చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీకి విశ్వాసపాత్రుడైన కార్యకర్తనని చెప్పుకొచ్చారు. ఇందిర, రాజీవ్, సోనియా, రాహుల్ ఆదేశాలను తాను పాటిస్తానని చెప్పారు. రాజస్థాన్‌లో తన మద్దతు దారుల ఓవర్ యాక్షన్‌పై సోనియాకు సారీ చెప్పానని గెహ్లాట్ తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీచేయడం లేదని రాజస్థాన్ సీఎం ఆశోక్ గెహ్లాట్ ప్రకటించారు. తాను అధ్యక్ష ఎన్నికల బరిలో నిలవాలనుకుంటున్నట్లు ..గతంలో కొచ్చిలో రాహుల్ గాంధీని కలిసి చెప్పానన్నారు. అందుకు రాహుల్ గాంధీ కూడా అంగీకరించారన్నారు. కానీ రాజస్థాన్ సంక్షోభానికి నైతిక బాధ్యత వహిస్తూ..అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకుంటున్నానని తెలిపారు. రాజస్థాన్ సీఎంగా కొనసాగుతానే లేదో సోనియాగాంధీకే తెలుసన్నారు. రాజస్థాన్ సంక్షోభం నేపథ్యంలో.. సీఎం ఆశోక్ గెహ్లాట్..సోనియాగాంధీతో భేటీ అయ్యారు. ఉదయం ఢిల్లీలోని టెన్ జనపథ్‌కు చేరుకున్న ఆశోక్ గెహ్లాట్..సోనియాగాంధీని కలిసేందుకు వెళ్లారు. మొన్నటి వరకు కాంగ్రెస్ అధ్యక్ష రేసులో రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ఫేవరేట్ అభ్యర్థిగా ఉన్నారు. అయితే రాజస్థాన్ సీఎం పోస్టుపై ఆయన వర్గం తిరుగు బాటు చేశారు. దీనిపై సోనియాగాంధీ సహా ఢిల్లీలోని కాంగ్రెస్ సీనియర్ నేతలను అసంతృప్తి వ్యక్తం చేయడంతో..ఆయన అభ్యర్థిత్వాన్ని అధిష్టానం పక్కనపెట్టింది.

# దేశాన్ని దోచుకునేందుకే జాతీయపార్టీ



(మొదటి పేజి తరువాయి) పార్టీతో ఒరిగేదేమి లేదన్నారు. కాంగ్రెస్‌కు జాతీయ స్థాయిలో మద్దతు ఇచ్చే పార్టీలను దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అందుకే నితీష్ కుమార్, శరద్ పవార్, స్టాలిన్‌లను కేసీఆర్ కలిశారని..వీరంతా యూపీఏ భాగస్వామ్య పార్టీ నాయకులే అని చెప్పారు. కేసీఆర్ మోసగాడని శరద్ పవార్ గతంలోనే చెప్పాడన్నారు. కేసీఆర్ దరిద్రపు ముఖ్యమంత్రి అని మధుయాష్కీగౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఇసుక, ల్యాండ్, లిక్కర్ మాఫియాకు అడ్డాగా కేసీఆర్ మార్చాడని మధుయాష్కీగౌడ్ మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలహీన పర్చేందుకు కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు పొత్తు పెంటుకుంటాయని అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసేందుకే ఈ అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. మునుగోడులో బీజేపీని గెలిపించేందుకే కేసీఆర్ ..తన అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. ఢిల్లీలో లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత, ఎంపీ సంతోష్ కుమార్ పేర్లు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని మధయాష్కీగౌడ్ అన్నారు. గిరిజనలకు రిజర్వేషన్లు ఇస్తామని వారం గడిచినా..వాటి ఊసెత్తడం లేదన్నారు. గిరిజన బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వని కేసీఆర్..రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# ఎనుమాముల మార్కెట్లో మిర్చికి రికార్డు ధర

(మొదటి పేజి తరువాయి) రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా దేశీరకం మిర్చి... మార్కెట్ చరిత్రలోనే రికార్డు ధరను నమోదు చేసింది. క్వింటాల్ మిర్చి రూ.90 వేల ధర పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వండర్ హాట్ రకం 32వేల 500 గరిష్ట ధర నమోదు చేసింది. యూఎస్? 341 రకం 27,500 పలికింది. తేజ రకం 22వేల రూపాయలకు చేరింది. హనుమకొండ జిల్లా హైబత్‌పల్లికి చెందిన అశోక్ అనే రైతు గత ఏడాది సాగుచేసిన పంటకు సంతృప్తికరమైన ధర లేనందున శీతల గిడ్డంగిలో నిల్వ చేశాడు. గత కొన్ని రోజులుగా మిర్చికి పెరుగుతున్న ధరలతో మార్కెట్‌యార్డుకు తీసుకురాగా... 90వేల రికార్డు ధర నమోదు చేసింది. అంతర్జాతీయంగా మిర్చికి పెరుగుతున్న డిమాండ్‌తో ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నట్లు మార్కెట్ అధికారులు చెబుతున్నారు.దేశ చరిత్రలోనే మిర్చికి సరికొత్త రికార్డు ధరలు ఎనుమాముల మార్కెట్?లో నమోదు అవుతున్నాయి. గత ఏడాది సాగుచేసిన పంటకు సంతృప్తికరమైన ధర లేనందున కొందరు శీతల గిడ్డంగులలో నిల్వ చేసుకున్నారు. అలా నిల్వచేసిన పంటకు మంచి ధర లభిస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రికార్డు ధర లభిస్తుండడం వల్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిర్చికి ఇంత ధర పలకడం ఇదే తొలిసారని చెబుతున్నారు.

# ఆర్మీ జవాన్లతో కలసి ఆడిపాడిన రాజ్‌నాథ్

(మొదటి పేజి తరువాయి) **గౌహతి, సెప్టెంబర్ 29 (సమ సమాజం):** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దేశం కోసం నిరంతరం శ్రమించే ఆర్మీ జవాన్లతో ఆడిపాడారు. వారితో కలిసి ఎంజాయ్ చేశారు. ఈ ఘటన అస్సాంలోని దింజన్‌లో ఆర్మీ ఫార్మేషన్‌ను సందర్శించిన సందర్భంగా చోటు చేసుకుంది. దేశంలోని తూర్పు భాగంలో ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ సంసిద్ధతను రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లలో మూడు రోజుల పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్‌పి కలితతో పాటు ఇతర సీనియర్ అధికారులతో కలిసి పలు ప్రాంతాలను సందర్శించారు. ఃన్ జన్ మిలటరీ స్టేషన్‌లోని ఆర్మీ జవాన్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు జవాన్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో 'బోర్డర్' సినిమాలో గీతాన్ని ఆలపించారు ఓ వైపు జవాన్లు పాట పాడుతుండగా రాజ్ నాథ్ సింగ్ తన స్వరాన్ని జత కలిపారు. వారితో ఉల్లాసంగా గడిపారు. ఈ గర్వించదగిన సైనికుల ధైర్యం, అప్రమత్తత, పరాక్రమం కారణంగా మన దేశం సురక్షితంగా ఉందని ఆయన ట్వీట్ చేశారు.

# చర్లగూడెం నిర్వాసితుల ఆందోళన ఉధృతం

(మొదటి పేజి తరువాయి) గత కొన్ని రోజులుగా చర్లగూడెం రిజర్వాయర్ నిర్వాసితులు ఆందోళన చేస్తున్నారు. ఇంతకు మునుపు కూడా వీళ్లు నిరసన వ్యక్తం చేశారు. అప్పట్లో ప్రాజెక్టు పనులను సైతం వారు అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. వీరి ఉద్యమానికి పలు రైతు సంఘాల నేతలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీ మద్దతు ప్రకటించాయి. తమ డిమాండ్లను పరిష్కరిస్తామని అప్పట్లో అడిషనల్ కలెక్టర్ చెప్పినా అవి కేవలం మాటలకే పరిమితం కావడంతో ఇటీవల మళ్లీ చర్లగూడెం ప్రాజెక్టు భూనిర్వాసితులను ఆందోళన బాట పట్టారు.

# కరెంట్ బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం

## 36మంది కార్యదర్శులపై కలెక్టర్ వేటు

**నాగర్‌కర్నూల్ ,సెప్టెంబర్ 29 (సమ సమాజం):** జిల్లాలో 36 మంది పంచాయతీ కార్యదర్శులపై వేటు పడింది. కరెంట్ బిల్లులకు సంబంధించిన చెక్కులను సకాలంలో చెల్లించనందుకు 36 మంది పంచాయతీ కార్యదర్శులపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ట్రాక్టర్ల ఇఓఎలు సకాలంలో చెల్లించనందుకు సస్పెండ్ చేశారు. సకాలంలో బిల్లులు చెల్లించాలని చాలా సార్లు చెప్పినా.. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన వారిపై వేటు పడింది. ఈనెల 25వ తేదీ లోపు కరెంటు బిల్లులకు సంబంధించిన చెక్కులను చెల్లించాలి. కానీ, 29వ తేదీ పూర్తవుతున్నా.. ఇంకా చెల్లించకపోవడంతో జిల్లా కలెక్టర్ 36 మంది పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకున్నారు.




# చలన చిత్రం




## శరవేగంగా భారతీయుడు-2

చిత్రీకరణ భారతీయుడు-2'

చిత్రాన్ని శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో కమల్‌హాసన్ పనిచేస్తున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇది 'భారతీయుడు' సినిమాకి సీక్వెల్‌గా రూపొందుతోంది. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కాజల్ కథానాయిక. సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, సముద్రఖని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా ప్రస్తుతం తిరుపతి పరిసర ప్రాంతాల్లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా కమల్ పోషిస్తున్న సేనాపతి పాత్రకు సంబంధించిన ఎ÷-లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. దీంట్లో కాజల్‌తో పాటు ఇతర ప్రధాన తారాగణం కూడా పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ మరికొన్ని రోజుల పాటు తిరుపతి పరిసర ప్రాంతాల్లోనే కొనసాగనుంది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుద్, ఛాయాగ్రహణం: రత్నవేలు, రవి వర్మన్.



## గాడ్‌ఫాదర్ విడుదల కోసం అభిమానుల ఆసక్తి

మెగాస్టార్ చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' సినిమా దసరా కానుకగా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించి.. థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. అయితే దీనిపై ఓ వర్గం నుంచి ట్రోల్స్ వస్తున్నాయి. మలయాళంలో మంచి విజయం సాధించిన 'లూసిఫర్' చిత్రానికి రీమేక్ గా గాడ్ ఫాదర్ తెరకెక్కిందనే సంగతి తెలిసిందే. అందులో మోహన్ లాల్ పోషించిన పవర్ ఫుల్ రోల్ ని తెలుగులో చిరంజీవి ప్రెజెంట్ చేశారు. ఫస్ట్ లుక్ వచ్చినప్పటి నుంచే.. కంప్లీట్ యాక్టర్ స్వాగ్ ని మెగాస్టార్ మ్యాచ్ చేయలేకపోయారని కొందరు కామెంట్స్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు లేటెస్టుగా వచ్చిన ట్రైలర్ లో పోలీస్ ఆఫీసర్ సముద్రఖనిని ఓ బెంచ్ మీద పడేసి చిరు అతని గుండెల మీద కాలేసి ఒత్తుతున్న ఓ సీన్ ని చూపించారు. అయితే ఒరిజినల్ లో నిలబడి ఉన్న పోలీస్ గుండెల మీద వరకూ కాలెత్తుతాడు. ఇదే ఇప్పుడు ట్రోలర్స్ కు స్టఫ్ గా మారింది. రెండు ఫొటోలను పక్క పక్కన పెట్టి ఎక్స్ పెక్టేషన్స్ లబ రియాలిటీ అంటూ 'గాడ్ ఫాదర్' ను విమర్శిస్తున్నారు. మోహల్ లాల్ ముందు చిరంజీవి తెలిపోయారనే విధంగా కామెంట్స్ చేస్తున్నారు. వెర్గి÷డ్ హ్యాండిల్స్ ఉన్న కొందరు తమిళ పీఆర్వోలు సైతం మెగాస్టార్ ను కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఏదైనా భాషలో సక్సెస్ అయిన చిత్రాన్ని మరో భాషలోకి రీమేక్ చేస్తున్నప్పుడు.. పోలికలు రావడం అనేది సర్వసాధారణం. ఇక్కడ 'గాడ్ ఫాదర్' విషయంలోనూ అదే జరుగుతోంది. కాకపోతే 67 ఏళ్ల చిరంజీవి వయస్సుని పరిగణనలోకి తీసుకోకుండా.. ఇలా నెగెటివ్ కామెంట్స్ చేయడంపై మెగా అభిమానులు ఫైర్ అవుతున్నారు. అందులోనూ చిరంజీవి - మోహన్ లాల్ ఇద్దరూ లెజెండ్స్. ఇండియన్ సినిమాలో ఎన్నో మైలురాళ్లు అధిగమించారు. ఈ వయస్సులో వారిద్దరికీ ధ్రువీకరణలు అవసరం లేదు. ఇద్దరు గొప్ప నటులను పోల్చుతూ.. ఒకరు తక్కువ ఒకరు ఎక్కువ అని కామెంట్స్ చేయడం సరైనది కాదు. సినిమాలోని కంటెంట్ ను బట్టే ఫలితం ఆధారపడి ఉంటుంది. మెగాస్టార్ కెరీర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ గా నిలిచిన 'ఠాగూర్' 'ఖైదీ నెం. 150' వంటి సినిమాలు తమిళ రేమేకులనే సంగతి తెలిసిందే. ఇప్పుడు 'గాడ్ ఫాదర్' కూడా ఆ జాబితాలో చేరుతుందో లేదో అనేది వచ్చే మరికొన్ని రోజుల్లో తేలిపోతుంది. కాబట్టి ఇప్పటికైనా ఈ పోలికలకు ఫుల్ స్టాప్ పెడితే మంచిదని సినీ అభిమానులు సూచిస్తున్నారు.



## మోక్షజ్ఞ ఎంట్రీ కోసం నందమూరి ఫ్యాన్స్ ఆసక్తి

నందమూరి ఫ్యాన్స్ మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. గత రెండు మూడు సంవత్సరాలుగా జరుగుతున్న చర్చకు అతి త్వరలోనే ఫుల్ స్టాప్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల బాలయ్య తన సన్నిహితుల వద్ద మోక్షజ్ఞ ఎంట్రీ గురించిన చర్చలు మొదలు పెట్టారు అనేది అధికారికంగా అందుతున్న సమాచారం.మోక్షజ్ఞ ఫోటోలు ఇంటర్నెట్ లో చాలా తక్కువగా కనిపిస్తూ ఉంటాయి. ఎప్పుడో చిన్నప్పుడు దిగిన ఫోటోలు లేదంటే ఏదైనా జనాల మధ్య ఉన్న ఫోటోలు క్లారిటీ లేకుండా ఉంటాయి. అయితే ఈ మధ్య మోక్షజ్ఞ ఫోటోలు సోషల్ మీడియాలో మెల్ల మెల్లగా వస్తున్నాయి. ఆ మధ్య మోక్షజ్ఞ బర్త్ డే సందర్భంగా కొన్ని ఫోటోలు బయటకు వచ్చాయి. అవి ఎంతగా వైరల్ అయ్యాయో తెల్సిందే. కొన్నాళ్ల క్రితం తో పోల్చితే ఇప్పుడు మోక్షజ్ఞ బరువు చాలా వరకు తగ్గినట్లుగా అనిపిస్తున్నాడు. హీరోగా ఎంట్రీ ఇవ్వడం కోసం మోక్షజ్ఞ బరువు తగ్గడం మొదలు పెట్టాడు అంటూ ఇటీవల అభిమానులు మాట్లాడుకున్నారు. తాజాగా మరోసారి ఈ ఫోటోతో మోక్షజ్ఞ వైరల్ అవుతున్నాడు. బాలకృష్ణ 107 వ సినిమా షూటింగ్ సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని ఫ్యామిలీ మరియు బాలయ్య ఫ్యామిలీలు విదేశాల్లో ఇలా ఫోటోకు ఫోజ్ ఇచ్చారు. ఈ ఫోటో తాజాగా సోషల్ మీడియాలో ప్రత్యక్ష్యం అవ్వడంతో అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. మోక్షజ్ఞ ఎంట్రీ కోసం మరింత ఆసక్తి పెరుగుతుందని ఈ ఫోటోకు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




## మానవ సంబంధాల నేపథ్యంలో మంత్ ఆఫ్ మధు

నవీన్ చంద్ర కలర్స్ స్వాతి నటించిన తాజాచిత్రం 'మంత్ ఆఫ్ మధు'. శ్రీకాంత్ నాగోటి దర్శకత్వం వహించారు. క్రిష్వి ప్రొడక్షన్స్ హ్యాండ్ పిక్డ్ స్టోరీస్ బ్యానరన్ పై యశ్వంత్ ములుకుట్ల ఈ మూవీని నిర్మిస్తున్నారు. చాలా రోజుల తరువాత కలర్స్ స్వాతి ప్రధాన పాత్రలో నటించిన సినిమా ఇది. రీసెంట్ గా విడుదల చేసిన ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించాయి. తాజాగా గురువారం ఈ మూవీ టీజర్ ని చిత్ర బృందం విడుదల చేసింది. 'నేను నీకో విషయం చెబుతున్నా కళ్లు మూసుకో..ఐ లవ్ మధు... 20 ఏళ్ల బాధ..ఇప్పుడు నీకు 20 నిమిషాల్లో చెప్పమంటే చెప్పలేను.. చెప్పే ఉద్దేశ్యం కూడా లేదు' అంటూ కలర్స్ స్వాతి చెబుతున్న డైలాగ్ లు ఆకట్టుకుంటున్నాయి. 1 మినట్ 58 సెకన్ల నిడివితో సాగిన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. బ్యూటిఫుల్ విజువల్స్ తో హీరో హీరోయిన్ ల కథని అందంగా చెప్పే ప్రయత్నం చేశారు. ఓ తాగుబోతుని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ యువతి అతనితో విడిపోవాలని ఎందుకు కోర్టు మె÷-లటెక్కింది?.. ఆ తరువాత వీరి జీవితాల్లో ఎలాంటి సంఘనలు చోటు చేసుకున్నాయి? అన్నదే ఈ చిత్ర ప్రధాన కథగా తెలుస్తోంది. మానవ సంబంధాలు.. ఓ విషయాన్ని జనం ఏ కోణంలో చూస్తున్నారనే కోణంని ఆవిష్కరిస్తూ 'మంత్ ఆఫ్ మధు' మూవీని తెరకెక్కించినట్టుగా తెలుస్తోంది. వైజాగ్ నేపథ్యంలో సాగే సన్నివేశాలు కళ్లకు కనువిందుగా నిలిచే విజువల్స్ అచ్చు రాజమణి సంగీతం అందమైన ఫొటోగ్రఫీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. నవీన్ చంద్ర కలర్స్ స్వాతి కలిసి నటిస్తున్న రెండవ సినిమా ఇది. ఇందులో నవీన్ చంద్ర వింటేజ్ లుక్ లో యువకుడిగా కనిపించి అదరగొట్టాడు. భార్యా భర్తల మధ్య వచ్చే క్షణికావేశపు తగాదాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని టీజర్ ని బట్టి తెలుస్తోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడు దారి తప్పితే ఓపికతో మార్చుకునే ప్రయత్నం చేసి చివరికి విడిపోవాలనుకున్న ఓ భార్య భర్తల కథగా ఈ మూవీని రూపొందించారు. ఇక కలర్స్ స్వాతి సగటు భార్యగా ప్రేమికురాలిగా తనదైన నటనతో ఆకట్టుకుంటోంది. ఓవరాల్ గా ఓ ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా ఈ మూవీ వుంటుందని టీజర్ తో స్పష్టమవుతోంది. సింగ్ సౌండ్ తో ఈ మూవీని రూపొందించారు. శ్రేయా నవేలీ హర్ష చెముడు కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీకి అచ్చు రాజమణి సంగీతం అందించాడు.

## దసరా మూవీ పాటల ముహూర్తం దసర రోజే

నేచురల్ స్టార్ నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'దసరా'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. తెలంగాణ దసరా నేపథ్యంలో సాగే స్టోరీ ఇది. పక్కా మాస్ ఎంటర్ టైనర్. ఇప్పటికే నాని రగ్గడ్ లుక్ సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చింది. సినిమాపై మంచి అంచనాలే కూడా ఉన్నాయి. చిత్రీకరణ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు. రిలీజ్ ని పాన్ ఇండియాలో ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా దసరా గురించి నాని ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందించారు. ఇకపై సంగీత ప్రియులు రెడీగా ఉండండి అంటూ హింట్ ఇచ్చేసారు. దసరా సందర్భంగా సినిమా నుంచి తొలి లిరికల్ సాంగ్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'దూమ్ ధామ్ దోస్తానా' అంటూ సాగే తొలి సింగిల్ కి అక్టోబర్ 5గా డేట్ ఫిక్స్ చేసారు. సంతోష్ నారాయణన్ సంగీతంలో రూపొందిన పాటకి ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ అందించారు. ఇది పక్కా మాస్ నెంబర్ లా ఉంది. తెలంగాణ యువతకి బాగా కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణ మాస్ బీట్ కంపోజింగ్ కి మంచి డిమాండ్ ఉంది. యువతకి ఆ పాటలు క్రేజీ ఫీల్ ని అందిస్తున్నాయి. మరి దూమ్ ధామ్ సంగతి తేలాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే. ఇకపై కంటున్యూస్ గా దసరా పాటలు ఒక్కొక్కటిగా రిలీజ్ కానున్నాయి. అటుపై ట్రైలర్..టీజర్ అంటూ నాని హంగామా పతాక స్థాయిలో ఉంటుంది. ఇందులో నానికి జోడిగా కీర్తి సురేష్ నటిస్తోంది. సాయి కుమార్..సముద్రఖని...జరీనా వహాబ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది మార్చి 30న సినిమా రిలీజ్ కానుంది. ఈ చిత్రాన్ని లక్ష్మీ వెంకటేశ్వర క్రియేషన్స్లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in